వెల 19.5 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

నంపుటి 15 • సంచిక 298 • * హైదరాబాద్ 20-11-62 మంగళవారం * • 4 పేజీలు 7 నయాపైసలు

డిసెంబరు 20న పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 19: నవంబర్ 28 న వాయిదా పడే పార్లమెంటు సమావేశము తిరిగి డిసెంబర్ 20న సమావేశం అవుతుంది. ప్రస్తుత ప్రమాద స్థితిలో పార్లమెంటు సమావేశాలు ఉండాలని ఉభయ సభలవారూ కోరారు. ఆయా పార్టీలతో పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా సంప్రదించారు. అనంతరము పార్లమెంటు మునుపు నిర్ణయించినట్లు 28న వాయిదా పడాలనీ తిరిగి డిసెంబర్ 20న సమావేశమవ్వనీ నిర్ణయించినట్లు తెలిసింది.

ఢిల్లీ, పెకింగ్‌లకు మధ్యవర్తి అవ్వండం

కైరో, నవం 19: ఘానా అధ్యక్షుడు క్వమే న్క్రుమా చైనా - ఇండియా పోరాటాన్ని విరమింపజేసేందుకుగాను ఢిల్లీకి పెకింగ్‌కు ఆఫ్రోఏషియా మధ్యవర్తిత్వాన్ని వంపాలని సూచిస్తూ నిన్న వారికి లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది. పెకింగ్‌లో 3 నాటి స్థానాలకు చైనా ఉపసంహరించుకోవడం అవసరమన్న వైఖరిని న్క్రుమా కూడా అంగీకరించాడట. నిన్న కైరోలో చైనా రాయబారి కూడా యు.ఎ.ఆర్. నాయకుల్ని కలిసి ఇండియా విధానాన్ని వివరిస్తున్నారు. లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ వి.కె. కృష్ణ మేనన్ మండి ఒక లేఖతో నేడు సింహళ ప్రధానిని కలిశారట కూడా.

చైనా ఆతురతకు సమర్థనీయం ఇదే సమయం

దేశభక్తికి ఋణ పత్రాలే ధ్రువ పత్రా

తుది చైనా సైనికుణ్ణి హతమార్చేవరకూ జో ద్యమవేగం హెచ్చాల్సిందేనని ముఖ్యమంత్రి

హైదరాబాద్, నవ

కడవటి చైనా సైనికుడు మన ప్రాంతంలోనూ రాకి అయ్యేదాకా, లేదా మృత్యువుకు చిక్కేదాకా, మనలు యీ ఉత్సాహాన్నీ, ఉద్యమాన్ని కొనసాగించవలసిందే. ఉప్పు వేగం హెచ్చించాల్సిందే కాని తగ్గకూడదు. అని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఈవేళ రాత్రి ఆంధ్ర హైదరాబాదు కేంద్రంనుంచి ప్రజలకు సందేశంఇస్తూ ఉద్యోగు

ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:- విశాఖపట్నం ఇంకెక్కువగా, ధారాళ ప్రవాహంగా రావాలి. ప్రభుత్వం జారీచేసిన గోల్డు బాండ్లను, డిఫెన్స్ బాండ్లను ప్రజలు ఇంకెక్కువగా ధారాళంగా కొనాలి. ఈ బాండ్లకు ఒక ప్రత్యేకత ఉంది. మీరిచ్చే బంగారమూ, డబ్బూ వస్తువులకానికి ఉపయోగపడటమేకాక, అవి మీకు తిరిగి చెల్లించినప్పుడు, మళ్ళీ భవిష్యత్తుకూ, దేశాభివృద్ధికి కూడ ఉపయోగపడగలవు. నేను మీకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ [illegible] విరివిగా కొనండి. [illegible]

వ్యాపారులకు ఒక విజ్ఞప్తి. ధరలను పెరగనీయకండి. పెంచకండి. దేశం ఎదుర్కొంటున్న ఈ కష్ట సమయములో ధరలను పెంచటంలాంటి దేశానికి అపకారం చేయటమన్నమాటే. కల్పితమైన ధరలను దురాశాల ఎదుట ప్రకటించండి. అక్రమముగా లాభాలను సంపాదించాలనే ప్రలోభానికి లొంగిపోకండి. ధరలను పెంచకుండా వుండటం దేశభక్తికి నిదర్శనం-అని మనవి చేస్తున్నాను. ఇటువంటి సందర్భములో ప్రజలందరిలోనూ ఉత్తమ భావాలు ప్రకటితం కాగలవు. ప్రభుత్వమూ వాయకులూ చెప్పవలసిన అవసరము లేకుండానే, అందరూ, ప్రతిఒక్కరూ ఉత్తమంగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చిత్తశుద్ధి, నిజాయితీ, సదాచారం, ఆరోగ్యం దీక్ష, దక్షత-ఈ సుగుణాలను ప్రజలు దృఢనిశ్చయంతో అనుసరించాలి. ఏ దేశపు మనోబలమైనా ఆ దేశప్రజల ఆదర్శ ప్రవర్తనపై ఆధారపడి వుంటుంది. ఇవి పట్టిమాటలు కావు. మన వ్యాపార వ్యవహారాల్లో, మన కర్మాగారాల్లో, పొలాల్లో, యజమానులకు కార్మికులకుగల సంబంధాల్లో, ఉద్యోగులు ప్రజలకు మధ్యగల సంబంధాల్లో ప్రతిబింబించాలి. యుద్ధరంగంలోని సైనికశక్తితోకాటు, పౌరుల నైతికశక్తికూడా విజయానికి అవసరము.

మనలోనము, మనసైనికు సంహారానికై ప్రాణాలు త్యాగం చేస్తున్నారు. విజయములోనూ మనమధ్యకు వస్తారు. అప్పుడు, వారి కుటుంబాలకు కావల్సిన, విద్యావసతిని మనం కల్పిస్తాం. వారి పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇస్తాం.

దొంగదాటుగా చైనావారు పోటు పొడిచారు. పనిగట్టుకుని తోసుకొచ్చేశారు. కాని పరిస్థితి మారింది. చైనావారు మించిన మన స్థావరాలను తిరిగి [illegible]

[illegible] మనకు దూరముగా ఉందని ఆనుకోకూడదు. భారతదేశములో ఏ ప్రాంతానికి ముప్పువాటిల్లినా అది ప్రతి ప్రాంతానికీ కూడా ప్రమాదకరమే గుర్తించాలి. దేశములో ఈనాడు కనీ, వినీ, ఎరుగని లంకమత్యం, ఉత్సాహము మిన్నుముట్టుతున్నాయ్. త్యాగానికి ఇదే తరుణం. ఇంతకు నే చెప్పిన గోల్డ్ బాండ్స్‌నూ, డిఫెన్స్ బాండ్సును మీలో ప్రతి ఒక్కరూ, ప్రతికుటుంబమూ ధారాళముగా కొంటారని ఆశిస్తున్నాను. మన దేశభక్తికి ఈ ఋణపత్రాలు ధ్రువపత్రాలన్న మాట.

ఈయుద్ధసందర్భములోకూడా త్యాగానికి మనప్రజలదే పెట్టినపేరు కాగలదని ఆశిస్తున్నాను. అవసరములబట్టి రాష్ట్రాలన్నిటికీ సైన మన రాష్ట్రం పేరువస్తుంది. అలాగే త్యాగ విషయములో కూడా మన ప్రజలది అగ్రస్థానం కావాలి."

బంగారపు బాండ్లు కొనేవారికి హామీ

న్యూఢిల్లీ, నవం 18

1977వ సంవత్సరపుబంగారపుబాండ్లను కొనగోరే వారి విషయములో ఆదాయపుపన్ను, కస్టమ్సు, కేంద్ర ఎక్సయిజు, విదేశీ ద్రవ్యం కంట్రోలువ్యవహారాలుచూడే ఆయా అధికారులకు

(చివరిపేజీ చూడుడు)

ప్రాంతీయసేనా దినోత్సవ సందర్భంగా 18వ తేదీన వల్లిక్ గార్డెన్సువద్ద నగరంలో కేడెట్ల విన్యాసం దృశ్యం.

సేలాకనుమ, ఛుసుల్ దగ్గరి ఒక అగ్రస్థావరం శత్రువశం

లోకసభలో ప్రధాని ప్రకటన:

న్యూఢిల్లీ, నవంబర్ 19

[illegible] తరువాత నేఫా ప్రాంతము లోమెంగు డివిజను లోని సేలా పర్వత శ్రేణిగూడ నిన్న మధ్యాహ్నము తరువాత చైనీయుల వశమైందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

సరిహద్దు యుద్ధ పరిస్థితిపై శ్రీ నెహ్రూ లోకసభలో ఒక ప్రకటనచేస్తూ సేలాకనుమ, బోందిలా మధ్య రోడ్డు సంబంధాన్ని చైనా దురాక్రమణదారులు తెలిపివేశారని, లద్దాక్ ప్రాంతములో ఛుసుల్ విభాగమందలి రెండు అగ్రస్థావరాల్లో ఒకటి శత్రు వశమైందని అచట ఇంకా యుద్ధము కొనసాగు చున్నదని ప్రధాని చెప్పారు.

సభలో తాను విషాదకరమైన వార్తలను ప్రకటింపవలసి వస్తున్నదని పేర్కొంటూ శ్రీ నెహ్రూ వాలాంగుపై 15-16రాత్రి శత్రుసేన దాడి జరిపిందని, చైనీయులు రెండు వైపులనుండి జరుపగా 17వ తేదీ ఉదయమువరకు మన సేన నిలువరించిందని, మనసేన పరఫరాలకు ఆధారంగా యున్న ఒకే ఒక విమాన కేంద్రముపై శత్రువులు శతఘ్నులను ప్రయోగించి వశపరచుకున్నారని నవంబర్ 17న మధ్యాహ్నము తరువాత మనసేన ఉపసంహరించుకొనుట కారణభించిందని తెలిపారు.

"ఇంగ్ ప్రాంతములో నవంబర్ 17వ మన స్థావరాలపై దాడులారంభమైనాయి. అధిక సంఖ్యలో మన్న శత్రువులకు చివరకు ఇంగ్‌ను వదలి సేలా స్థావరానికి ఉపసంహరించుకుపాల్సి వచ్చింది. సేలాలోని మన అగ్రస్థానాన్నిగూడ నవంబర్ 18 ఉదయము అధిక సంఖ్యలో ముంచెత్తి సేలా బోందిలా మధ్యరోడ్డును శత్రువులు తెంచివేశారు. శత్రువులను విరమించుకోవేలా మన సైనికులు ప్రతిఘటించారు. కాని వారు సైనిక సంఖ్యను పెంచుకుని తిరిగి దాడిచేయగా పరిస్థితి అయోమయమైంది. యుద్ధం కొనసాగుచున్నది; కాని మనసేన సేలా నుండి ఉపసంహరింపబడాల్సి వచ్చింది" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఛుసుల్ దగ్గరి రెండు అగ్రస్థావరాలలో ఒకదానిపై నవంబర్ 18ఉదయము శత్రువులు దాడి జరిపి వశపరచుకోగలిగారని, ఛుసుల్ కు 6మైళ్లు తూర్పుగానున్న మరోస్థావరముపై గూడ దాడి జరిగిందని, ఇతర దాడులు త్రిప్పికొట్టబడ్డాయని, యుద్ధ మింకా సాగుచున్నదని నెహ్రూ అన్నారు.

ఇవి విషాదకర వార్తలు. ఇంతకు మించి యిపుడు నేనింకా వివరించదలచలేదు. మనకు అవజయాలు కలిగినా నిరుత్సాహపడేదేమీ లేదని. శత్రువును పూర్తిగా తరిమివేయుటకు కృతనిశ్చయులమై యున్నామని నెహ్రూ ప్రకటించారు.

వాలాంగ్ ప్రజలు శత్రువశమైనారో లేక లేదో మనకు ఖాతీలేదో తెలియదన్నారు.

విదేశాల నుండి మనకు సైనిక సహాయము దుచున్నదని. వచ్చిన ఆయుధసామగ్రి వెంటనే సరిహద్దు ప్రాంతాల కంపబడుచున్నదని శ్రీ నెహ్రూ ఒక సభ్యునకు తెలిపారు.

చైనా దురాక్రమణ దారులు ఉస్సాం వైపునకు చొచ్చుకవస్తున్నందున విదేశాలసహాయంపొంది యుద్ధం ప్రకటిస్తారా లేక సంప్రదింపులకు దగదలచారాయని శ్రీహేంజారువా అడుగగా మన సైనికులు చైనీయులను నిరోధిస్తారని అంతకుమించి వివరాలు తెలుపజాలనని నెహ్రూఅన్నారు. పరిస్థితి తీవ్రరూపం దాల్చిందనుటతో ప్రధాని యోకిశనించారు.

ప్రభుత్వము ఎట్టి గట్టి చర్యలను తీసుకునుచున్నదో తెలుసుకోగోరి పలువురు అడ్డు ప్రశ్నలు వేయగా అన్ని విషయాలు తెలుపుటకు వీలు పడదని. పశలో తెలుపవీలులేని విషయాలను ప్రధానిని ప్రత్యేకముగాకలిసి తెలుసుకోవచ్చని స్పీకర్ చెప్పాడు. చైనా పురోగమించుట నత్యులకేగాక తనకు, ప్రధానికి, దేశ ప్రజలందరికి బాధాకరంగానే యుందని ఆయన అన్నారు.

కాశ్మీర్‌ను, పశ్చిమ బెంగాల్‌ను, అస్సాంను పొందుటలో పాకిస్తాన్ కు చైనా సహాయపడాలను రహస్యఉద్దేశిక యున్నట్లు ఒక పత్రికలో ప్రచురితమైన వార్తను గూర్చి శ్రీ ప్రియగుప్త ప్రశ్నను స్పీకర్ త్రోసివేశాడు.

సరిహద్దు పరిణామాలను యెప్పటికప్పుడు సభకు తెలుపాలని రంగా కోరగా ప్రస్తుత సమావేశానంతరము మళ్ళీ యెట్లు సమావేశం కావాలో సమావేశాంతమున నిర్ణయం జరుగునని స్పీకర్ చెప్పారు.

అపసర సహాయానికై స్నేహదేశాలను కోరాము

రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడి

చైనా దురాక్రమణదారుల నెదిరించుటకు మనకవసరమైన సహాయాన్నంతా చేయాలని స్నేహదేశాలను అభ్యర్థిస్తున్నామని, సహాయ మక్కర లేదను మాటే లేదని, యికముందు గూడ అభ్యర్థించగలమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో చెప్పారు.

చైనాతో మనకు తటస్థించినపరిస్థితి సంపూర్ణముగా యుద్ధమేగాక వివిధ పరిస్థితులదృష్ట్యా ఇది మనకు మిక్కిలి కఠినమయిన యుద్ధమనిగూడ ప్రధాని అన్నారు. చైనీయులదాడి క్రూరముగా, దుర్గమగా యుండగలదని భావించియే మనమన్ని విధాల నిరోధకచర్యలకు పూనామని నెహ్రూ చెప్పారు.

సేలా పతనమంటే చైనీయులు భూటాన్‌లోకి ప్రవేశించినట్లేనా యని అడిగిన ప్రశ్నకు మనకు తెలిసినంత వరకు భూటాన్‌లో వారు ప్రవేశించలేదని, సేలా మరోవైపుయున్నందున భూటాన్ భాగంతో దానికి సంబంధమేలేదని ప్రధాని తెలిపారు.

చైనాతో యుద్ధం ప్రకటించి మన రాయబార కార్యాలయాన్ని, ఇచటి వారి రాయబార కార్యాలయాన్ని మూసివేస్తారా అన్నప్రశ్నకు ప్రస్తుతం

(చివరిపేజీ చూడుడు)

తేజ్‌పూర్‌కు నూరు మైళ్లలో ఉన్న బోందిలా శత్రువుల వశమైనట్లు ప్రకటిస్తూ జాతికిప్రధానివాగ్దానం

ప్రపంచానికే ఇది పీడాకరమని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 19

నేఫాలోని కామేంగ్ సరిహద్దు డివిజన్ కేంద్రమైన బోందిలా కూడా నేడు శత్రుసేనల వశమైనట్లు యీ రాత్రి ఢిల్లీ రేడియో కేంద్రంనుండి ప్రత్యేక ప్రసారం కావిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ జాతికి తెలియజేశారు.

బోందిలా నగరం సేలాకనుమకు 80 మైళ్ళదూరాన తేజ్‌పూర్ నుండి 100 మైళ్ళదూరాన ఉంది.

ఛుసుల్ ప్రాంతంలో చైనా సేనలు భారీగానే దాడులు సాగిస్తున్నాయి. ఇప్పటివరకూ మన సేనలు చైనా వారిని ప్రతిఘటిస్తూనే ఉన్నాయని కూడా ప్రధాని తెలిపారు. అస్సాం ప్రజలకు అన్నివిధాలా సహాయం చేయగలమని ప్రధాని వాగ్దానం చేస్తూ చైనా సేనల పురోగతికి ఏమాత్రం నిస్పృహ చెందవలదని ధైర్యమిచ్చారు. ఈ యుద్ధం జాతీ వన్మరణ సమస్య అనీ దీన్ని అంతుతేల్చనిది విశ్రమించేదిలేదని శపథం చేస్తున్నానని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

చైనా ప్రతిపాదనలకు అంగీకరించేదిలేదు. ఈ ఓటములకు మనం భయపడినట్లు చైనా భావించరాదు. తుదివరకూ పోరాడి తీరుతాం, అంతిమ విజయం మనదే కాగలదు అని ప్రధాని శ్రీ నెహ్రూ తన బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో అన్నారు.

చైనా దండయాత్రి అస్సాంలోకే కాదు, లేదా భారతదేశానికేకాదు, ఆసియాకూ ప్రపంచానికంతటికీకూడా పీడాకరం అని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

అస్సాం ద్వారాల వరకూ శత్రు సేనలువచ్చి నిల్చినవి. అస్సాం ప్రజల సంభ్రమాందోళనలను గమనించకపోలేదు. వారికి సర్వవిధాలా సాయపడ్డుతూ దేశమంతా నిలబడుతుంది అస్సాం ప్రజలకేర్పడిన తక్షణ ప్రమాదంపట్ల దేశంయావత్తూ సామూహికంగా వెల్లడిస్తున్నది అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఇండియాకు సహాయము చేస్తున్న స్నేహదేశాలకు శ్రీ నెహ్రూ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకాఎక్కువసహాయం కావాలి, అందుకై కోరాం కూడా. ఆయారాజ్యాలు అందజేసే సహాయాన్ని తప్పక పూర్తిగా వినియోగించుకుంటాం. ఇది మనజాతి జీవన్మరణ సమస్యఅని శ్రీ నెహ్రూ అన్నారు.

సామ్యవాద వ్యతిరేకులమని ప్రచారం చేసుకున్న చైనా నీతి నియమాలు ఉల్లంఘించి శాంతి స్నేహదేశముగా, పేర్కొంటూ వచ్చిన భారతదేశంమీద పచ్చిదండయాత్రికలిసింది. అంతర్జాతీయ ప్రవర్తనలో యింతటి ఘోరవైపరీత్యం నేనెన్నడూ యెరుగను. మనందీన్ని తట్టుకోవాలి. మనమే కాదు స్వాతంత్ర్యానికి విలువనిచ్చే దేశాలుఅనేకంఆసియాలోనివైనాఆఫ్రికా రాజ్యాలయినా ఐరోపాదేశాలు కానీ అమెరికా రాజ్యాలేకానీ యీ పరిస్థితిని ఎదుర్కొని నిలవాల్సి వస్తుంది అని ప్రధాని వివరించారు.

ఏ విదేశమూ ఇండియాపై ఇలా దండయాత్రి చలిపితే ఇండియా సహించదు. స్వాతంత్ర్య రక్షణకు స్వతంత్ర భారత జాతి పలువురున్న మొదటి సంగ్రామమిది. ఈయుద్ధంలో విజయం మనదే. ఈ పోరు ఎన్నాళ్ళు సాగినావరే, యీపోరువల్ల మనకాంక్షనికలిగినా పరే దీని అంతు తేల్చక తప్పదు. ఇదేనా తక్షణ శపథం అని [illegible] ప్రకటించారు.

[illegible] పిల్లలు పురుషులుగాని స్త్రీలు గాని ఎల్లలయినా పరే చైనా సేనలు ఇలాముందుకు రొచ్చుకు వస్తున్నాయే అని ఏమాత్రం నిస్పృహ చెందవద్దు. యుద్ధములో యిటువంటివి సహజం. తుది విజయం తేల్చగాని యీ నడుమంతా పొరపాటు శత్రువిజయాలు జయాపజయములను నిర్ణయించజాలవు. విజయం మనదేకాగలదన్న దృఢ విశ్వాసం వూనండి. తరుచు జాతితో దేశరక్షణ విషయాలు ఇకచెబుతూ ఉంటాను. ఎల్లరమూ ఎలుగెత్తి నిజమయిన స్ఫూర్తితో "జైహింద్" నినాదం చేద్దాం అని శ్రీ నెహ్రూ తన బ్రాడ్‌కాస్టు ప్రసంగం ముగించారు.

ఢిల్లీకి రాష్ట్రపతి తిరిగి రాక

న్యూఢిల్లీ, నవం 19

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ రెండు రోజులపాటు పూనా, పై, సతారా, కొల్హాపూర్, ఇచల్‌కరంజి, సాంగ్లీ, మిరాజ్‌లను పర్యటించి నేడు ఉదయం ఇచటికి తిరిగి వచ్చారు.

"చైనా సింహళాన్ని ఎన్నడూ వదలదు"

సిలోన్ డైలీన్యూస్ పత్రిక హెచ్చరిక

న్యూఢిల్లీ, నవం 19

"చైనా భారతదేశాన్నే ఆక్రమించుకుంటే ఇక సింహళాన్ని శాపారేదెవరూ? ప్రతి వలస రాజ్యవాది, సామ్రాజ్య వాదీ తోడిన సేలే చైనా కూడా ఇండియాతో పాటు సింహళాన్ని తోడుతుంది" అని సింహళ డైలీన్యూస్ యిటీవల చైనా దురాక్రమణ తత్వం పై వ్యాఖ్యానిస్తూ వ్రాసింది.

చైనా చర్య ఏదో దేశపటాలు, ఆపోహలు, పేదీలవల్ల ఏర్పడిన పరిణామంకాదు. స్పష్టంగా దురాక్రమణకు పూనుకోవాలని వేసుకున్న సవ్యాగం ప్రకారం పొగుతున్నచర్య. కాబట్టి అందరూ భారత దేశానికి సాయం చేయాలని సింహళ పత్రిక వ్రాసింది.

పి. యు. సి. ఫలితాలు

హైదరాబాద్, నవం 19

ఉస్మానియా పి. యు. సి., బి. ఇ. మూడవపరీక్ష (పాత), బి. ఇ. బ్యాచ్‌లర్ పరీక్ష (కొత్త) బి. టెక్. 1, 2, 3 వ పరీక్షల ఫలితాలు 21 వ తేదీ బుధవారం పత్రికలందు ప్రచురించబడును.

అమెరికానుండి ఇతోధికంగా భారీ ఆయుధాలు

కరాచి, నవం 19

పర్వత ప్రదేశాల్లో యుద్ధ నిర్వహణకు అనువైన విమానాలూ, ఆయుధాలూ ఇండియా కోరిందని నేఫాలో చైనా ప్రస్తుత పురోగతి దీర్ఘకాలమనించి అమెరికా తక్షణమే వాటి సప్లయికి పరిశీలిస్తున్నదనీ వాషింగ్టన్‌నుండి వర్తమానం అందింది.

ఇండియాకు అమెరికా ఆయుధాలు సప్లయి చేస్తున్నంతమాత్రాన పాకిస్థాన్‌తోగాని ఇతర మిత్రదేశాలతోగాని కుదుర్చుకున్న ఒడంబడికలకు భగ్నంలేదనీ పాకిస్థాన్‌తోగాని ఏ దేశముతోగాని అమెరికా చేసుకున్న ఒడంబడికల మూలఉద్దేశం కమ్యూనిజం విస్తరణ నిరోధమేనని కరాచీలోని అమెరికా రాయబారి మెక్నాటి నేడు స్థానికపత్రికా ప్రతినిధులకు వివరించాడు.

చైనా దండయాత్రికల్లా పాకిస్థాన్‌తోపాటు ఈఉపఖండానికంతటికీ ప్రమాదమేనని తమకు కూడా వాటిల్లగలమన్నారు పాకిస్థాన్ అయుధాలు గ్రహిస్తున్నారని మెక్నాటి పత్రికల వారికి వివరించాడు.

సరిహద్దుల్లోకి ప్రతి కుటుంబంనుండి ఒకొక్కరు నడవాలి

శ్రీ వై. బి. చ్యవన్ ప్రబోధం

బొంబాయి, నవం 19

చైనా దండయాత్రనుండి దేశాన్ని రక్షించుకోడానికి ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలనీ ప్రజలు సంసిద్ధులై ఉండాలని కేంద్ర రక్షణ మంత్రిగా నియమింపబడిన శ్రీ వై. బి. చ్యవన్ నేడు హెచ్చరించారు.

ప్రతి కుటుంబంనుండి సరిహద్దుల్లోకి ఒకొక్క యువకుడు వంపబడాల్సి రాగల పరిస్థితి ఏర్పడవచ్చునని వారిలో కొందరు తిరిగి రాకపోవడం కూడా సంభవం కావచ్చునని శ్రీ చ్యవన్ పరిస్థితి తీవ్రతను వివరిస్తూ అన్నారు.

నిజాయితీతో నిలిచిన జాతికి దగాకోరు జాతికి మధ్యసాగుతున్న పోరాటమే ఇది అని శ్రీ చ్యవన్ వ్యాఖ్యానించారు. దగాకోరుల్ని నిర్జించి తీరుతామన్న దృఢ నిర్ణయంతో మనం నిలువాలి. అంతిమ విజయం మనదే అని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్ర కామర్స్ ఛేంబర్ విడ్కోలుఇస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ చ్యవన్ మాట్లాడుతూ పై ప్రబోధం కావించారు.

శ్రీ చ్యవన్ కేంద్ర రక్షణ మంత్రిగా బుధవారం ఉదయంప్రమాణం స్వీకరిస్తారని తెలుస్తున్నది. రేపు సాయంత్రానికాయన ఢిల్లీ చేర్తారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్-జనరల్ శ్రీ ఎస్.ఎం. శ్రీనివాసన్ చైనా దురాక్రమణవల్ల యుద్ధం సాగుతున్న స్థానాలను నివులముగా తెలియజేసే దేశపటాన్ని రాజభవన్‌లో తయారు చేయించారు. దాని వివరాల నాయనపత్రికల వారికి తెలుపుతున్న చిత్రం.

పోయిన భూభాగాన్ని పూర్తిగా జయించాలి

అందుకు ప్రజలు కృతనిశ్చయులు కావాలని శ్రీ మీనన్ ఉద్బోధ

మొరాదాబాద్, నవం 18

అవమానాలపట్ల ఆగ్రహావేశపడక చైనీయులచే దురాక్రమింపబడ్డ భారత భూభాగాన్ని చివరి అంగుళం దాకా తిరిగి స్వాధీనపరచుకొనుటకు ప్రజలు కృతనిశ్చయులు గావాలని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ కోరారు.

అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు జాతీయ సమావేశములో శ్రీ మీనన్ నిన్న ఇచట ప్రసంగిస్తూ చైనీయుల దురాక్రమణ దేశాన్ని మేల్కొల్పిందని, మొదట కొన్ని అవమానాలు కొన్ని కలిగినా మన భూభాగాన్ని స్వాధీనపరచుకొనుదాక విశ్రమించేది లేదని మీనన్ చెప్పారు.

కష్టించి పనిచేయుట, మంచినడవడిని కలిగి యుండుట ఉత్తమోత్తముని ఆయన విద్యార్థులకు చెప్పారు.

పాకిస్థాన్‌తో శాంతియుత సంబంధాలే భారత ప్రభుత్వాభిమతం

లోకసభలో శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, నవం 19

భారత - పాకిస్థాన్ సరిహద్దుసంఘటనలను నివారించి పాకిస్థాన్‌తో శాంతియుతంగా సత్సంబంధాలను కలిగియుండుటే భారత దేశ అభిమతమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

ఈ అభిమతంతోనే భారత దేశము సదా వ్యవహరిస్తున్నదని, సరిహద్దు విషయంలో గ్రౌండ్ రూల్స్, యితర విధానాలు విధింపబడి పాటించుట జరుగుతున్నదని శ్రీ మాథుర్ ప్రశ్నకు ప్రధాని జవాబిచ్చారు.

గత సెప్టెంబర్‌లో పాక్ సరిహద్దు పోలీసుచే పట్టుబడిన ఒక ప్లాటూన్ కమాండర్, ముగ్గురు కానిస్టేబుల్‌లు ప్రభుత్వం కల్పించుకునగా వేడిచిపెట్టబడ్డారని, సరిహద్దు సంఘటనలు జరుగకుండా భారత ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదని శ్రీ దినేశ్ సింగ్ ఒక సభ్యునకు చెప్పారు.

కానిస్టేబుల్ కు కత్తిపోట్లు

గోల్కొండ రోడ్డుపై సంఘటన

హైదరాబాదు, నవం 19

గోల్కొండ పోలీసుస్టేషన్ హెడ్ కాన్‌స్టేబుల్ షరీఫ్ అహ్మద్‌ను అదే ప్రాంతపు వెళ్ళుతున్న జాఫర్ అనే పాంఘుల సంకేమభాత ఉద్యోగి మరొకనిని 16వ తేదీ యెవరో గుర్తు తెలియని వ్యక్తులు గోల్కొండ రోడ్డుపై కత్తి గాయాలకు గురిచేశారు. హెడ్ కానిస్టేబుల్ షరీఫ్ యింటి నుంచి సైకిల్ మీద స్టేషన్‌కు పోతుండగా అగ్గిపుల్లలున్నవా అంటూ అపరిచిత వ్యక్తు లతనిని నిలదీసి అడిగిన మీదట లేదని జవాబు చెప్పటంతో ఒకరు అతనిని కత్తితోపొడిచారు. ఈ సమయంలో యెదురుగా వస్తున్న జాఫర్ అనే వ్యక్తి గాయపడ్డ హెడ్ కాన్‌స్టేబుల్‌కు సాయంచేయ బోయగా జానిని కూడా కత్తి గాయాలకు గురిచేసి వారిద్దరి పైకాళ్ళను తొక్కించుకొని చీకట్లో పరారయ్యారని తెలుస్తున్నది. హెడ్ కాన్‌స్టేబుల్ షరీఫ్ వద్దవున్న ఖరీదయిన జేబుగడియారం జాఫర్ వద్దఉన్న రూ. 4 వందలు పైకము ముట్టులో కుంచానే దుండగులు పారిపోయినట్లు చెప్పబడుతున్నది. కాగా గాయపడ్డ షరీఫ్ చికిత్స నిమిత్తము ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడ్డాడు.

ముద్రణసిద్ధ సంస్కృత విద్వాంసులకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, నవం 19

సంస్కృత అధ్యయనము లేదా సంస్కృతంలో పరిశోధన కొనసాగిస్తున్న వీరవారయిన సంస్కృత విద్వాంసులకు ఆర్థిక సహాయం చెయ్యడానికి కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

ఈ పథకం క్రింద సహాయం పొందడానికి వెలసరి ఆదాయం రు. 150లు లేదా పాలువరి ఆదాయం రు. 1800 లకుమించనిమ ప్రసిద్ధ సంస్కృతపండితులు మాత్రమే అర్హులు. ఈసహాయంవారి ఆదాయం తీసివేయగా రు. 1800లతో సమానమయిన మొత్తానికి పరిమితం చేయబడుతుంది. ప్రస్తుతానికి ఈ సహాయం తృతీయపంచవర్ష ప్రణాళికాకాలములోఇక మిగిలిన కాలానికిమాత్రమే అందచేయ బడుతుంది.

ఇందునిమిత్తం దరఖాస్తులు 1962 డిసెంబరు 31వ తేదీలోగా భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ కార్యదర్శికి తమతమ రాష్ట్ర ప్రభుత్వాలద్వారా గానీ ఎలాయేగానీ పంపుకోవాలి.

ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు.దరఖాస్తుఫారాలు "స్పెషల్ ఆఫీసర్ సంస్కృతం కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ-2" అన్న చిరునామాకు వ్రాసితెప్పించుకోవచ్చును.

శుభకృత్ సం॥ కార్తిక బ॥ నవమి రా 10.56 పూ॥ పూర్తి వ 1-18 మొ: 3-5 వరకు (శాలివాహన శకము: 22-8-1884) 20-11-1962 మంగళవారము

" మూఢతమబుద్ధు లగు వారుం బ్రౌఢతమ వివేకులును సుఖులట్టులు గాక కొంత ప్రజ్ఞ గల వారలై యప్రతిభులైనజనులు దుఃఖార్తులగుట నిస్సంశయంబు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 నవంబర్ 1962

మంగళ వారము

అసందర్భము

—[0]—

అత్యంత వివాదగ్రస్తమైన కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ సమస్యను తిరిగి లేవనెత్తడానికి ప్రయత్నాలు జరుగుచున్నట్లు వార్తలు వినవచ్చుచున్నవి. కృష్ణా,గోదావరి నదీజలాలను గురించి వాని పంపిణీకి సంబంధించిన సమస్యలను గురించి సాకల్యంగా పరిశీలించి గుల్హాతి కమిషన్ వారు తయారుచేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వం స్వీకరించి చాలరోజులయినది. ఈ నివేదికలోని సిఫారసుల, సూచనల అమలును గూర్చి యిప్పుడు అందుకుసంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యమంత్రులతో చర్చించుటకు కేంద్ర జలవిద్యుత్ సంఘసభ్యుడు శ్రీ హంచాను నియమించినట్లు, ఆయన మనరాష్ట్ర రాజధాని హైదరాబాదునగరానికి త్వరలో రానున్నట్లు వార్తలు వినబడుచున్నవి. ఒకవేళ యీవార్తలే నిజమయిన పక్షమున యీ చోయిది మిక్కిలి దురదృష్టకరమైన సంగతి. అంతరంగిక వివాదాలకు యిది అదనుకాదు, ప్రజలలో ఉద్రేకాన్ని, ప్రాంతీయ అభిమానాన్ని రెచ్చగొట్టే యెట్టి సమస్యను చర్చించడానికైనా యిది సందర్భముకాదు. కేంద్ర ప్రభుత్వం యీ మంచి చెడ్డలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించకుండానే యీ సమస్యను రచ్చకీడ్చుటకు యెందుకు పూనుకుంటున్నదో అర్థమగుట లేదు.

కమ్యూనిస్టు చైనా దురాక్రమణ కారణమున దేశ స్వాతంత్ర్యానికి, సమగ్రతకు, రక్షణకు మహాప్రమాదము యేర్పడినది. మాతృభూమికి తటస్థించిన యీ అపాయకర పరిస్థితిని దేశములోని ప్రతిఒక్కరు సకాలములో గుర్తించిన్నారు. ప్రజలందరు సంకుచితమైన దృష్టిని విడనాడి, స్వార్థాన్ని చంపుకొని అంతరంగిక కలహాలను అవలకునెట్టి దేశరక్షణకంటె, జాతీయసమైక్యతకంటె మించినది మరొకటిలేదని నడుములు బిగించిన యీ తరుణమున కృష్ణా, గోదావరీ నదీజలాల వివాదము వంటి సమస్యలను లేవనెత్తడము కేవలము అవివేకమైన విషయమని చెప్పవలసి యుండును. ఇటీవల రాష్ట్రపతి ప్రవేశపెట్టిన, పార్లమెంటు ఆమోదించిన, అత్యవసర పరిస్థితి ఆర్డినెన్సు ప్రకారము యెవరును జాతీయసమైక్యతకు, దేశరక్షణకు భంగము కలిగించెడి పనులను చేయుటకు వీలులేదు. అందుచేత కూడ యిప్పుడు గుల్హాతి కమిషన్ నివేదికను అమలు పరచుటకు తీసుకొనదలచిన చర్యలను గూర్చిన వాదోపవాదాలను విచారణలను నొక్కిచెప్పుట మిక్కిలి అవసరము. కేంద్ర ప్రభుత్వము యీ విషయమున యింతకొంచెం దరపడవలసిన అవసరమెందు కొచ్చినదో దురూహ్యముగా నున్నది. కృష్ణా, గోదావరీ నదీజలాలకుసంబంధించిన రాష్ట్రాలలోని ప్రజలు యీ విషయమున యిప్పుడు యెట్టి ఆసక్తిని చూపడము లేదు; వారికి అన్నిటికంటె మొదటిది దేశభక్తి; తరువాతనే మరి యేవిషయమైనా. మన రాష్ట్రములోని కొందరు పెద్దలు గుల్హాతి కమిషన్ నివేదికను చర్చించుటకు యిది సమయముకాదని దేశ వ్యవహారాల మంత్రికి తెలిపినట్లు వింటున్నాము. రాష్ట్ర ప్రభుత్వపు అభిప్రాయము యిందుకు భిన్నము కాదని ప్రత్యేకముగా చెప్పనిలేదు. కేంద్రప్రభుత్వము అసందర్భమైన తమనిర్ణయాన్ని మార్చుకొని గుల్హాతి కమిషన్ నివేదికమీద చర్చను దేశప్రయోజనాల దృష్ట్యా వాయిదావేయగలదని ఆశించుచున్నాము.

—

సాలార్‌జంగ్ మ్యూజియం గ్రంథాలయం

ఆంధ్రప్రదేశ్ రాజధానిహైదరాబాద్ నగరములోని సాలార్‌జంగు మ్యూజియంలోని బృహత్తర గ్రంథాలయములో ఒక్క తెలుగు పుస్తకమయినా చెప్పుకుగూడ కనిపించదంటే ఆశ్చర్యకరమైన విషయమే. ఇటీవల కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ప్రారంభోత్సవము జరిపిన మ్యూజియం గ్రంథాలయములో ఇంగ్లీషు, ఉర్దూ, పరిషియన్, అరబిక్, టర్కిష్ భాషలకు చెందిన గ్రంథాలున్నవి. కాని తెలుగు పుస్తకములు మాత్రము లేవు. ఇది బహుశః హుమాయూన్ కబీర్ గారికి కూడ చిత్తంగానే కనిపించియుండవచ్చును. వెనుకటి సాలార్ జంగ్ గారు తెలుగు పుస్తకాలు సేకరించలేదనో, తెలుగు భాషమీద శ్రద్ధచూపలేదనో అంటే అంతగా ఆశ్చర్యపడవలసిన అవసరములేదు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యేర్పడిన యీ ఆరుసంవత్సరాలకాలములో నైనా మనము మ్యూజియంగ్రంథాలయములో తెలుగు పుస్తకాలను చేర్చలేకపోయినామన్నదే చింతించవలసినసంగతి. కనీసము ఇప్పుడైనా సాలార్ జంగు జాతీయమ్యూజియము అధికారులు, రాష్ట్ర ప్రభుత్వము యీ విషయములో తగు శ్రద్ధను కనబరచగలరని విశ్వసించుచున్నాము.

—

పదార్థ విజ్ఞానశాస్త్రవేత్త డాక్టర్ బోహర్ మృతి

కోపెన్‌హాగన్, నవం 19

అణుబాంబును కనిపెట్టడంలో తోడ్పడినట్టి ప్రఖ్యాత డేనిష్ ప్రొఫెసర్ నీల్స్ బోహర్ నిన్న చనిపోయాడు. ఈతనివయస్సు 77 సంవత్సరాలు. డాక్టర్ బోహర్ ప్రఖ్యాత పదార్థ విజ్ఞానశాస్త్రవేత్త. తుదకనికి 1907లో శాంతిప్రయోజనాలకు అణుశక్తి అవార్డు 1922 ఫిజిక్స్‌లో నోబుల్ బహుమతి లభించింది.

చ్యవన్ స్థానే పార్టీ నాయకుడుగా కన్నమ్‌వార్ ఎన్నిక

బొంబాయి, నవం 19

మహారాష్ట్ర ప్రభుత్వ బిల్డింగు మరియు కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నమ్‌వార్ ఏకగ్రీవంగా మహారాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఎన్నికయ్యారు. శ్రీ కన్నమ్‌వార్ వయస్సు 62 సంవత్సరాలు.

కేంద్ర రక్షణ మంత్రిగా శ్రీ వై. బి. చ్యవన్ నియమింపబడినందున మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా వారి స్థానాన్ని కన్నమ్‌వార్ ఆక్రమిస్తారు. చ్యవన్ ఆరు సంవత్సరాల నుండి మహారాష్ట్ర నాయకత్వము వహిస్తున్నారు.

మహారాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సభ్యుల కోర్కెపై కన్నమ్‌వార్‌ను శ్రీ చ్యవన్ పార్టీ నాయకత్వానికి నామినేట్ చేశారు. లాంఛనప్రాయంగా పార్టీ నాయకత్వానికి కన్నమ్‌వార్ పేరుసూచిస్తూ తీర్మానాన్ని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి.వి. వాయక్ ప్రతిపాదించారు. దీనిని మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి డి.ఎస్. దేశాయి బలపరచారు.

1960 మేలో మహారాష్ట్ర రాష్ట్ర నిర్మాణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిత్వం వరుసగా పశ్చిమ మహారాష్ట్ర మరాట్వాడా మరియు విదర్భ నాయకులకు లభించాలని కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి శ్రీ కన్నమ్‌వార్ ఎన్నిక జరిగింది కన్నమ్‌వార్ విదర్భలోని థాణా జిల్లాకు చెందినవారు. 1961 నుండి మహారాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఉన్నారు ఇప్పటివరకు చ్యవన్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా అనధికారికంగా గుర్తింపబడినవారు. 1928 నుండి కాంగ్రెస్ రాజకీయాలలో కన్నమ్‌వార్ రాణించారు. 1939 నుండి ఎ.ఐ.సి.సి. సభ్యులుగా ఉన్నారు. [illegible] 1952 నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోను మంత్రిగా ఉంటున్నారు. విద్యా మరియు పత్రికా రచన రంగంలో ప్రసిద్ధులు. మరాటీ భాషలో మహాత్మాగాంధీపై రెండు గ్రంథాలు వ్రాశారు.

చ్యవన్ తొలుత తమరాజీనామాను అంగీకరించవలసినదిగా కోరారు. గడచిన రెండు రోజులలో సరిహద్దు పోరాట పరిస్థితి క్లిష్టంగా మారినదనీ తావున తాము వీలయినంత త్వరగా ఢిల్లీ వెళ్ళదలుస్తున్నామని తెలిపారు.

పార్టీనాయకత్వాన్ని ఆమోదిస్తూ శ్రీ కన్నమ్‌వార్ శ్రీ చ్యవన్ రూపొందించిన విధానాలను కార్యక్రమాలనుఅనుసరిస్తానని హామీఇచ్చారు.

ఈ సమావేశంలో ఉపమంత్రి రఫీఖ్ జకారియా తానురచించినఉర్దూ కవితను చదివి వినిపించారు. అందులో తొలివింక్తి ఈవిధంగా ఉన్నది:-

"ఓ అయే ఓ అయే చ్యవన్ హమారా, శివాజీకా చేలా, జవాహర్‌కా సాథీ ఓ అయా, ఓ అయా చ్యవన్ హమారా."

చ్యవన్ మంత్రివర్గంలో ఆరోగ్య మంత్రిగా ఉన్న వి. కె. సావంత్ లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎం.ఎస్. కన్నమ్‌వార్ ప్రకటించారు.

—

మహిళావాలంటీర్లకు హోంనర్సింగ్‌లో శిక్షణ

నగరంలోవివిధప్రాంతాలందు తర్ఫీదు కేంద్రాలు ఏర్పాటు

హైదరాబాద్, నవం 19

మహిళా సభ్యుల సేవకులకు వచ్చే నెల 8 నుంచి హోంనర్సింగ్‌లో శిక్షణ యివ్వడానికై అవసరమయ్యే ఏర్పాట్లన్నీ పూర్తిచేయ జిల్లాయని మొన్నజరిగిన భారత సైన్స్‌మెన్ సంఘమునకుచెందిన రాష్ట్రీయనర్సుల సేవల్ ఎమెర్జెన్సీ కమిటీ సమావేశంలో ప్రకటించబడింది. కమిటీ కోశాధికారిణి శ్రీమతి జి. కమల సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ వర్గీయ వైద్యశాలలోని నర్సింగ్ సిబ్బందిసభ్యులు రు.4వందలు రక్షణనిధికి విరాళంగా యిచ్చారు. సైనికులకొరకు వందస్వెట్టర్లు రక్షణ నిధికి విరాళంగా యివ్వడానికి నర్సింగ్ విద్యార్థులు నిశ్చయించారు. యుద్ధరంగంలో పనిచేయుటకు వంద మందినర్సులు సంసిద్ధతను తెలియచేశారు. మహిళావాలంటీర్లకు హోంనర్సింగ్, ప్రథమచికిత్స, మొదలైన వాటిలోతర్ఫీదుయివ్వడానికి హైద్రాబాదులోని వివిధప్రాంతాలందు శిక్షణ తరగతులు నిర్వహించుటకు రాష్ట్రీయ సైన్స్‌మెన్ సంఘము నిశ్చయించింది ఈ తరగతులు వచ్చేనెల 15వ తేదీనుంచి ప్రారంభమవుతాయి. వారంలో రెండురోజులపాటు సాయంత్రము 5-7 గంటలమధ్య అవి జరుగుతాయి.

విజయవాడలో బాలల ప్రదర్శన

విజయవాడ, నవం 19

ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా నిన్న స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్, హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటిక్ వర్క్సు సహకారంతో బాలల ప్రదర్శన ఏర్పాటుచేసి ఆరోగ్య వంతులైన బాలలకు బహుమతులు ఇచ్చారు. ఈబహుమతి ప్రదానోత్సవానికివిజయవాడ సర్కిల్ వి.డబ్ల్యు. శాఖ మాజీ రింపెండెంటింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

మాంటెసోరీ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోదేశ్వరమ్మ బహుమతులు పంచారు.

అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కొమ్మూరి పాండురంగారావు పరిదర్శన నివేదిక సమర్పించారు.

పాఠశాల బాలలు సాంస్కృతిక ప్రదర్శనలు జరిపారు.

రక్షణ నిధి సేకరణ

జాతీయ రక్షణనిధికి సరస్వతి ఇండస్ట్రీస్ యజమానులు శ్రీమతి కె. మగుణ రు.50లు మనియార్డరుద్వారా న్యూఢిల్లీకి పంపించారు.

దుర్గాడిసెల్ గౌస్ మేనేజింగ్ పార్టనరు శ్రీ కె. రాఘవేంద్రరావు రు. 100లు ఎం.ఓ. ద్వారా పంపించారు.

రాజపోటల్ స్టోర్సు ప్రొప్రయిటరు శ్రీ డి. హనుమంతరావుజాతీయ రక్షణ నిధికి రు. 51లు కౌన్సిలర్ శ్రీ దమ్మలపాటి రామారావు ద్వారా ముఖ్యమంత్రికి అందచేశారు.

కనకదుర్గ కళామితి రు. 40లు సంగీత నాటక అకాడమీ అధ్యక్షుని ద్వారా పంపారు.

వదరమండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ గడ్డంలోవాజాన్ రు51లు రాష్ట్ర [illegible] అందచేశారు.

—

యెల్లారెడ్డిలో ఊరేగింపు

యెల్లారెడ్డి, నవం 19

12వ నవంబరు 1962నాడు యెల్లారెడ్డిలో చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా ఊరేగింపు జరుపబడినది. దీనిలో స్థానిక పాఠశాలల విద్యార్థులు పాల్గొనినారు. "పండిత్ నెహ్రూ జిందాబాద్" "చౌఎన్‌లై ముర్దాబాద్" జాతీయ రక్షణ నిధికి విరాళాలివ్వండి యువకులందరు సైన్యములోచేరి చైనీయులను ఎదుర్కొనాలనినినాదములు చేయబడినవి. చారిలో ప్రజలనుండి మరియు దుకాణదారుల నుండి రు. 78-82 రక్షణ నిధికి వసూలు చేసినారు పాయంత్రము 5 గంటలకు సభ జరిగినది. దానికి శ్రీయల్. కేశవరెడ్డి పంచాయతి సమితి అధ్యక్షులు, అధ్యక్షత వహించినారు.

శ్రీ ఎన్.టి.ఎస్. కుమారు ఎక్సిక్యూటివ్ ఆఫీసరు యెల్లారెడ్డి శ్రీ రాఘవరెడ్డి వ్యవసాయశాఖ మదదుగారు శ్రీ సయ్యద్ అబ్దుల్ హమీదు ప్రధానోపాధ్యాయులు శ్రీ నర్సింహారావు టి.సి.సి. ఉపాధ్యక్షులు మరియు శ్రీ సయ్యద్ యాసిను వక్తలుమాట్లాడినారు. వారు ప్రస్తుత భారతదేశపరిస్థితుల గురించి ప్రజలకు తెలియచేసినారు. మరియు ప్రజలలో ఐకమత్యం ఉండవలయునని కోరినారు. ఐకమత్యములో చైనా సిపాయిలనుమనదేశము నుండి వెడలగొట్టవచ్చునని చెప్పినారు. శత్రువుల చాటునుండి మన మాతృభూమినిరక్షించుకొనవలయునని చెప్పినారు-

మీటింగులో రక్షణ నిధికి విరాళాలిచ్చిన వారు.

శ్రీ ఎస్.పి. నారాయణఒకతులం బంగారము శ్రీ నర్సింహారావు దేశపాండ్య ఆరతులము బంగారము శ్రీ రామచంద్రారెడ్డి బి.ఎ.ఎల్.ఎల్.బి. 116లు శ్రీ యాసిను వక్తలు రు. 25 గులాం మహబూబు రు. 5 శ్రీ పండరినాథ్ విద్యార్థి రు. 5లు శ్రీ యల్. కేశవరెడ్డి పంచాయతి సమితి అధ్యక్షులు ఒక రేడియో సెట్టును మరియు రు. 10 ప్రతినెలరక్షణనిధికి విరాళము ఇవ్వగలరని అన్నారు.

—

[illegible] జిల్లాలోని వివిధప్రాంతాలందు శిక్షణ తరగతులు నిర్వహించుటకు రాష్ట్రీయ సైన్స్‌మెన్సు సంఘము నిశ్చయించింది ఈ తరగతులు వచ్చేనెల 15వ తేదీనుంచి ప్రారంభమవుతాయి. వారంలో రెండురోజులపాటు సాయంత్రము 5-7 గంటలమధ్య అవి జరుగుతాయి.

రాష్ట్రంలో రక్షణ నిధి సేకరణ

హైద్రాబాదు నవం 19

జాతీయరక్షణ ఉద్యమం సందర్భంలో మొన్న సాయంత్రం పాతహైద్రాబాదు నగరంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రీయవనాలు కమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ భారతదేశ రక్షణకు దేశప్రజలు సమిష్టికృషితంగా కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. శ్రీ అబ్బాయూనుస్ ఎం.ఎల్.సి. సభకు అధ్యక్షత వహించారు. నేషనల్ హాట్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ కె.యం. ఖాన్ పూరిగుడిసెలనివాసులుతరపున రూ.100లు రక్షణనిధికి విరాళం యిచ్చారు.

అస్వరుల్ వులూం కాలేజి తరపున రూ. 101లు నిధికి జమకట్ట బడ్డాయి.

మానుకోటలో

మానుకోటలో వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన యిటీవల జరిగిన సభలో రక్షణ నిధికి రూ. 2718లు వసూలు రూ 901లు బ్యాంకు డ్రాఫ్టు, 14 బంగారు వుంగరాలు విరాళంగా యివ్వబడ్డాయి.

బహిరంగ సభలో నిధికిప్రకటించబడ్డ విరాళాలు రూ.17,748 మొత్తములో రూ. 1040-02 న.పైసలు యీ నెల 14, 15 తేదీలలో వసూలు అయినవి. అర్థశులంబంగారం, 8 బంగారు వుంగరాలు రక్షణనిధికి సమర్పించబడ్డాయి. రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షులు ప్రసంగించిన సభకు 4 వేలమంది ప్రజలు హాజరయినారు.

పెనుమాకలో

గుంటూరుజిల్లా పెనుమాక గ్రామములో డా॥ టి.వి.ఎస్. చలపతిరావు ఎం.ఎల్.ఏ. అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగించిన తర్వాత రాష్ట్ర ఆశల ఆరోగ్యశాఖ నిర్బంధి సంఘం తరపున రక్షణ నిధికి విరాళముగా యివ్వబడ్డ రూ. 1011లు మొత్తం ఆర్థిక మంత్రికి అందచేయబడినది. రాష్ట్రమంత్రికి కానుకగా యివ్వబడ్డ మాతన వస్త్రాలను ఆయన వేలం చేయగా అవి రూ. 2.0లకు అమ్ముడు పోయాయి. ఈ మొత్తము రక్షణ నిధికి జమకట్టబడినది. హైస్కూలువిద్యార్థిని కుమారి కస్తూరి కమలతన జడకుప్పెలను రక్షణ నిధికి సమర్పించింది

ఈ సభకు ముందు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గ్రామములో మాజీ కానన సభ్యులు శ్రీ రేమల్ల మేకాలోటిరెడ్డి [illegible] ప్రతిష్ఠాపక సంఘము తరపున రూ. 116లు, శ్రీ కల్లూరి వెంకటరావు రూ. 116లు మరో బాలిక ఒక బంగారుగాజు రక్షణ నిధికి సమర్పించబడ్డాయి.

అందోల్ తాలూకాలో

అందోల్ తహసీల్ కార్యాలయ సిబ్బంది రూ. 271లు తాలూకాలోని గ్రామాధికారులు రూ. 25వేలు రక్షణ నిధికి విరాళమిచ్చారు. అందోల్ పంచాయతి సమితి సభ్యులు విడివిడిగా రూ.50లు నిధికి సమర్పించారు, పంచాయతి సమితి యిచ్చిన రూ.50ల విరాళము మొత్తము రూ. 2801లు అయినవి.

జహీరాబాదులో

జహీరాబాదులో పౌరులు రక్షణ నిధికి విరాళముగా ఇచ్చిన రు.2501లు మొత్తం రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి మొన్న అందచేయబడినది. ఈ సందర్భంలో జహీరాబాదులో జరిగిన సభకు మెదకుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. కాగారెడ్డి అధ్యక్షత వహించారు. సభకు హాజరయిన ప్రముఖులలో మెదక్ జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి కలెక్టరు, రాష్ట్ర కాలేజి రిక్రియేషన్ అకాడమీ సభ్యులు రక్షణ నిధికి రూ.18-75న.పైసల విరాళమిచ్చారు. రత్నపాప అనే బాలిక తన ముక్కుపుడకను రక్షణనిధికి సమర్పించింది

నిర్మల్ తాలూకాలో

కామ్మిలుర్దు గ్రామస్తులు రు.51లు రక్షణ నిధికి సమర్పించారు. గడ్చాంద గ్రామస్తులు రూ.31లు రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు. హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రిని శ్రీమతి భారతి మధుసూదనరావుకుమారి బి.మంగ(విద్యార్థిని)నిన్న కలుసుకొని రక్షణనిధికి విరాళమిచ్చారు. తమ బంగారు వెక్కెల్‌లను ఆయనకు అందచేశారు.

—

రెండవ బాండుంగ్ సమావేశం

ప్రస్తుత పరిస్థితిలో అనవసరమని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19

భారత - చైనా సరిహద్దుపై యీ మధ్య కలిగిన పరిణామాలవల్లత్వరలో రెండవ బాండుంగ్ సమావేశం అనవసరమేనని అభిప్రాయమిచ్చారు బలపడినది. ప్రస్తుత పరిస్థితిలో మరో బాండుంగ్ సమావేశం జరిగి చైనాకుఅనవసరంగా ప్రాముఖ్యతను కల్పించుటకు భారతదేశమే గాక మిగతా బాండుంగ్ సమావేశ దేశాలుగూడ ఇష్టపడుట లేదని శ్రీ హేంకాలువా వర్గీకుకు నేడు లోకసభలో వర్గీకాని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

బాండుంగ్ సమావేశాన్ని తిరిగి యేర్పాటు చేయాలని కోరకుండుటకు యెన్నో కారణాలున్నాయి. యీ మధ్య చైనా భారత దేశంపై దురాక్రమణకు పూనుట మరొక కారణము అని ఆయన తెలిపాడు.

ప్రస్తుత వివాదంలో పెక్కు బాండుంగ్ దేశాలు ఇండియాకు బలపరుస్తున్నవని, మరికొన్నితటస్థంగాయున్నవని, రెండవబాండుంగ్ సమావేశముపట్ల కాస్త్ర గూడ సుముఖంగా లేదనిమరికొన్నిప్రశ్నలకు నెహ్రూజవాబిచ్చారు

అంతకు ముందు ఒక సభ్యుడు శ్రీ అబ్దుల్ మీనన్ సమాధానమిస్తూ అంతకాలము సమావేశం జరగాలనే పట్టుదలకాదు లేదని, భారత దేశ సమగ్రతకు నేకనజరచిందని తెలిపింది

ముస్కెందుబోమ్డిలాకు చైనా ప్రమాదం హెచ్చరిక

భారీగా హిమపాతం ప్రారంభమయ్యేలోగా ఎక్కువ ప్రాంతాలన్నీ కబళించాలని సంకల్పం

జిఫూర్, నవం 19

ఫానీ లోహిత్ డివిజన్ లోగల వాంగ్ పతనమవడం వల్ల అస్సాంలోని నూనెగని సాంతానికు 80 మైళ్ళ సమీపంలోని రైలు రాలు వచ్చాయన్న మాట. ఖుడు వైపా బ్రహ్మపుత్ర లోయలోకి బ్రహ్మపుత్ర కీలక మార్గంపై కొమ్ముతొని చొచ్చుకొనినట్లు అమాంతం లభించాయి. బ్రహ్మనేపథ్యంలో కూడలివద్దగల కిబుటు స్థానాన్ని ఆక్రమించుకున్నవిదప అక్టోబర్ 21వ తేదీన చైనీయులు లోతాడ్ డివిజన్ లోనికి ప్రవేశించారు.

కిబుకు నుండి గడచిన మూడు వారాలలో పదిమైళ్ళువరకుగమించి ఇప్పుడు వాంగ్‌పతన ఆక్రమించుకున్నారు. వాంగ్ పతన సందర్భంగా చైనా సైనికుల భారత సైనికులు ధైర్యంగా తర్కించి కనీసం మూడువందల మంది యమపురవానికి పంపారు.

వాంగ్ డివిజన్‌లోకి గూడా చైనీస్ సైనికులు చొచ్చుకొని వస్తుండడం వల్ల హిమాలయ పర్వత ప్రాంతాలలో భారీగా మంచుకురిసి సైనిక సంచలనం అసాధ్యమయ్యేలోగా చీలైత యొక్కువభూభాగాన్ని నేపాలీ సైనికులు ఆక్రమించుకోదలుస్తున్నదని అనుమానపడుతున్నది నేపాలీ సరిహద్దులోని పర్వతశ్రేణులు ఇప్పుడే మంచుతో కప్పబడి వి. తీవ్రమయిన చలిగాడ్పులు మంచు తుఫానులు త్వరలో ప్రారంభం కాగవు కూడా.

ఈ డివిజన్ ప్రధాన స్థానమగు జిమ్మి లావరకు గూడా చైనీస్ దళాలు చొచ్చుకొని రాగ ప్రయత్నిస్తున్నాయి. భూటాన్ అరణ్యప్రాంతాలమండ బహుశః వీరు ఈప్రాంతంలోకి వస్తున్నారు. గడచిన కొన్ని దినాలనుండి భారీ ఫిరంగులను సైనిక సామాగ్రిని చేరవేయడానికి వీలుగా రోడ్లు విస్తరిస్తూ వస్తున్నారు.

జిమ్మిలా మోంపాల పట్టణం దీని జవాళా మూడు వేలుంటుంది. ఇది తవాంగ్ మండితేజ్‌పూర్ కుగలరోడ్డుపై రాదావు మధ్యలో ఉన్నది.

బ్రిటన్ ఆయుధాల

అమెరికాతో ఒప్పందమని డంకన్ సాండిస్ ప్రకటన

లండన్, నవంబర్ 19

భారత దేశానికి అమెరికాసరఫరా చేయు ఆయుధాలను విధించుచరతులే బ్రిటన్ సరఫరా చేయు ఆయుధాలకు గూడ వర్తిస్తాయని కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ సాండిస్ గత రాత్రి ప్రకట

రాకపోకలు

రెవిన్యూశాఖ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి ఏలూరు, భీమవరం, పాలకొల్లు, నరసాపూర్ ల పర్యటన నుండి 21వ తేదీన హైద్రాబాద్‌కు వస్తారు. తిరిగి 28వ తేదీన రాత్రి 8-05 గంటలకు ఢిల్లీకి బయలు దేరి వెళ్ళుతారు. అక్కడి నుండి 27వ తేదీన హైద్రాబాదుకు వస్తారు.

ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ యస్. ఆర్. వై. శివశాను ప్రసాద్ నిన్న మెదక్‌కు బయలుదేరి వెళ్ళారు. పోచారం, జోగిపేట, సంగారెడ్డిలలో కూడా పర్యటించి 20వ తేదీ రాత్రి 8 గంటలకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న మెదక్‌కు వెళ్ళారు. అక్కడ త్రైవర్గ యూనియన్‌కు ప్రారంభోత్సవం జరిపి పోచారం, జోగిపేట, సంగారెడ్డిలకు వెళ్ళి 20వ తేదీ రాత్రి 8 గంటలకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

చిట్యాలలో యువక మండలి యేర్పాటు

నల్గొండ, నవం 19

చిట్యాల పాఠశాల ఆవరణలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన యీ నెల 14వ స్థానిక యువకులందరు సమావేశమై ఈ క్రింది కార్యవర్గ సంఘము ఏర్పాటు చేయనైనది.

శ్రీ బి. కృష్ణారెడ్డి: అధ్యక్షులు. శ్రీ వి. వీరప్ప: ఉపాధ్యక్షులు. శ్రీ బి. చెన్నారెడ్డి: కార్యదర్శి. శ్రీ ఎ. వీరప్ప: కోశాధిపతి.

మరియు ఇతర సభ్యులు అధ్యక్షుల సలహాపై ఎన్నుకొన జరిగినది.

పై కార్యవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధికొరకు కావలసిన ప్రయత్నం చేయుటకు హామీ ఇచ్చిరి. అధ్యక్షోపన్యాసములో శ్రీ బి. వర్రి రెడ్డి యువక మండలి అభివృద్ధి కార్యక్రమములలో తగు చేయూత నొసంగుటకు హామీ ఇచ్చినారు.

న్యూవైస్ కళాశాల జూబిలీ సెలబ్రేషన్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, నవంబర్ 19

[illegible] కళాశాలలో జూబిలీ సెలబ్రేషన్ ప్రారంభోత్సవము శ్రీ ఉమర్ ఖాన్ యిచ్చిన విందు తేనీరు ఖైర్ మెహ్ పి. వి. రాఘవేంద్రరావు వారి ఎడ్ వైజర్, శైలాపతి సహాయంవల్ల తనే కార్యక్రమము అన్ని కళాశాలలకన్న ముందరగా జరిపి, మార్గదర్శకులమయ్యామని చెప్పి సభ కార్యక్రమములో ముగించినారు.

1-30 మజిమాల విభిన్న ప్రాంతము సంగీతము 1-50 తె.-వా., 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-5 గ్రామస్థుల కార్యక్రమము. 7-0 తె.-వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 గానసుధ 7-45 లఘు సంగీతం 8-00 వాటిక (మద్రాసు నుండి రిలే), 8-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందం 8-55 పార్లమెంటు నేడు, 9-00 ఆం.-వా., 9-15 లఘు సంగీతం 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 రామవరపు మహారావు: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ సహాయక నర్సులు మంత్రసానుల కోర్సులు

కరీంనగరంలోని ప్రభుత్వ హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రిలో ప్రారంభించబడు పై కోర్సులకై ఆంధ్రప్రదేశ్ అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. 1962 డిసెంబరు 10 వ తేదీ లోపుగా అందునట్లు దరఖాస్తులు పంపాలి.

కనీసవిద్యార్హతలు:- అ. 7 వ తరగతి గానీ, [illegible] సమానమైనగానీ పూర్తి చేసి ఉండాలి. శిక్షణకాలంలో ప్రవేశం లభించే తేదీ నాటికి అభ్యర్థినుల వయస్సు 17 సంవత్సరాలకు తక్కువగాకుండాను, 30 సంవత్సరాలకు మించకుండాను ఉండాలి. దిగువ వివరాలతో కూడిన దరఖాస్తులు 1962 డిసెంబరు 10 వ తేదీ లోపుగా కరీంనగరం లోని జిల్లా హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రి సూపరింటెండెంటుకు నేరుగా పంపాలి.

1. పూర్తి పేరు
2. వయస్సు, జన్మించిన తేదీ
3. విద్యార్హతలు, లోధవాళాన
4. జన్మస్థలం.
5. ఒక్కరేనా/ వితంతువా?
6. ఉత్తర ప్రత్యుత్తరాలు పంపాల్సిన నివాసం చిరునామా.
7. స్వంత చిరునామాగల కవరు.

శిక్షణకాలం రెండు సంవత్సరాలు, తెలుగులో బోధన జరుగుతుంది. పెట్టి అయ్యిన అభ్యర్థినులకు జీతాలతో పాటు రూ. 5(రూపాయలు యేబది మాత్రమే) చొప్పున స్టయిఫండు యివ్వడం జరుగుతుంది. కరీంనగర్ లోని హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రికి తమ స్వంత ఖర్చుపై వెళ్ళక్షణ కమిటీ ముందు అభ్యర్థినులు హాజరుకావాలి. శిక్షణకేంద్రం ఉన్న పరిసర ప్రాంతాలకు చెందిన అభ్యర్థినులకు ప్రాధాన్యం యివ్వబడుతుంది.

(సం) సూపరింటెండెంటు, డి. యం. ఓ.
కరీంనగరం

దురాక్రమిత భూభాగాన్నంతా సాధించాలి

చైనాతో రాజీ సంప్రదింపులకు దిగు ఆలోచనను కట్టిపెట్టాలని ఆచార్య కృపలానీ

కలకత్తా, నవం 19

చైనీయులతో రాజీసంప్రదింపులకు దిగాలను ఆలోచనను కట్టిపెట్టి దురాక్రమిత భారతభూభాగాన్ని పూర్తిగా స్వాధీనపరుచుకొనుటకు కావలసిన యుద్ధ ప్రయత్నాలన్నీ చేయాలని ఆచార్య శ్రీ జె. బి. కృపలానీ కోరారు.

